# అందమే ఆనందం

## 1

"ఆమె మీకేమౌతారు?" ఇంటామె అడిగింది. ఆయిల్లు స్వంతమనుషులుండేందుకు వీలుగా కట్టించారు, అద్దెలకివ్వాలనే వుద్దేశంతో కట్టించలేదు. మొదట్లో మామగారే ఉండేవాడు, రిటైరైనాడు. చేతికింద మనుషులు లేరు. తనపొలాలువున్న పూరు వెళ్లాడు, కొడుకు ఉద్యోగస్థుడై వచ్చి ఆయింటో ఉన్నాడు

"అద్దెకివ్వు, మొత్తం యిల్లు నీకెందుకు?" అని నిష్ఠూరమాడుతూ ఉత్తరం పడేశాడు, ఇల్లు మరమ్మతులకు, యింటి పన్నుకు డబ్బు పంపడు, అందుకని ఒక వేపుగాయిచ్చారు, ఒకగది, అదే వంటిల్లూ స్టోర్‌రూమ్ మరియు డైనింగ్‌రూమ్‌గా వాడుకోవాలి ఇబ్బందులకు తట్టుకుంటూ పిల్లల్ని చదివించుకుంటూ కాలంవెళ్లదీస్తుండగా, ఇంటాయన రెండో కొడుకుఅపూరే బదిలీ అయివచ్చేశాడు, ఈమాటు యింటికోడలే సర్దుకుని మరో భాగంలో ఉన్నారు, కోడళ్లు తెలుగుమీడియంతో పట్టభద్రులైనవారు, ఇప్పుడడిగింది రెండవ కోడలు,

అయిష్టంగానే జవాబిచ్చింది అరుణ

"సయానా తోడబుట్టినదౌతుంది" తలొంచుకుని పప్పు రుబ్బుతున్నది,

తోడబుట్టినది మోహినీ దేవతలాగా, జుట్టువిరబోసుకుని, పల్చని నేతచీరకట్టి, మొక్కలమధ్య విహరిస్తున్నది. గాలి బిగేసి వుక్కపెడ్తున్నది.

"లక్షణమైన మొహం పొంకమైన విగ్రహం యెంత పెద్ద జుట్టో! పిరుదులు దాటి తొడలకు తాకుతూ వెన్నంతా కప్పింది.

ముడేసుకుంటే తలకన్న పెద్దముడే కనబడుతుంది, ఆడదానికి కొప్పే అందం మని, అదంతా స్వంతజుట్టంటేనమ్మరు, సవరాలు యెన్ని దూర్చావు? అంటారు, వంకులజుట్టు పైగా, అంతజుట్టు యెలావస్తుందో" అని ఆశ్చర్యం వెలిబుచ్చింది,

పనిమనిషి గిన్నెలు తోమి తెచ్చి బోర్లిస్తున్నది.

"ఒక్కొక్కకుదురుకీ అయిదేసి వెంట్రుకలుంటే అలా దట్టంగా ఉంటుందమ్మా. దగ్గరగా తల కనపడకుండా జుట్టు చిన్నప్పటినించే వస్తుంది. అన్నది,

కోడలు సరోజు, నిప్పు కుంపట్లోకీ పొయ్యిలోకీ కావాలి. గరిటనిండా నిప్పు యివ్వండి. అని పెద్ద యినపగరిట కింద బెట్టింది.

అరుణ పప్పుతోడి గిన్నెలో పెట్టుకుని కిచెన్‌లోకెళ్లింది. కుంపటితెచ్చి గరిటనిండా నిప్పుతీసి కిందబెట్టి కుంపటి తీసి కెళ్ళింది. బడివేళా ఆఫీసువేళా అవుతున్నది, వంటా టిఫినూ పూర్తికావాలి. పిల్లవాడికి కారేజీలో అన్నం పెట్టివ్వాలి మొగుడేమో అన్నండని టిఫిన్‌బాక్సు నింపి తీసికెళ్తాడు చిన్న పిల్లలు, రొట్టెతిని, పాలుతాగి నర్సరీకి పరుగెత్తారు,

పనిమనిషి గౌరమ్మ గుడ్డలారేస్తూ కేకవేసింది.

నేపోవాల కారేజ్ సద్దేయి, బాబుతోనే యెల్లిపోతా. కొలాయి నీళ్లు పట్టి బేకరీకి అందించాల.

రోలు కడిగేయండి. నేను శనగపచ్చడి రుబ్బాలి. అంటూ వచ్చింది యింటికోడలు

కథా నిలయం
5237
శ్రీకాకుళం



మీరోలుండెగదమ్మా అన్నది గౌరమ్మ దానికి పాత్రం లేదు ఇసకవడింది నువ్వుకడుగు మీమనిషివుండెగా? నేనేల కడగాల దానిచేతులరిగిపోతయ్యేటి తలాకళ్లూతిప్పింది.

మీ పనిమనిషి యెదురుతిరిగి సమాధానమిస్తున్నది, దానినోరు మూయించండి, అన్నది కోడలు,

ఓగ్లాసెడు పాలుకావాలి మాపాలమనిషి యింకారాలేదు పొద్దెక్కుతున్నది, పెందరాళే కాఫీ తాగాలి అనిగ్లాసు చూపింది సరోజ

లేవండీ అయిపోయినై అన్నది అరుణ పనిచూసు కుంటూ అన్నీ తాగేశారా?

మీపాల మనిషిని అరింటికేరమ్మనండి రోజూమాయమ్మే యెందుకు పోయాల? పాలమ్ముతున్నదేటి మాయమ్మ? అన్నది గౌరమ్మ.

నిన్నె వరడిగారు? పెద్దనోరు నీది?

నువ్వురోజూ ఉప్పు నిప్పుతో తొమ్మిది వస్తువులూ అప్పు అడగటంలేదూ సుట్టకికిమ్మని అడగవేమో నువ్వుచేసుకోలేవూ? కొప్పుకదిలిస్తూ చేతులాడించింది గౌరమ్మ

మాకుపాలు పోసే అమ్మాయిది పెద్ద వది

నీళ్ళు కలిపితే యింకా పెద్ద కొలత తోనే పోయచ్చు. నేను తెచ్చేపాలు నీళ్లపాలుగాదు, అందుకనడుగుతున్నావు రోజూ, అనితలతాటించి చుట్టముట్టించింది

తొమ్మిది దాకా యజ్ఞం జరిగింది, బడికి పరుగుతీశాడు కొడుకు. పుస్తకాలసంచీ, కారేజీ పట్టుకుని వాడి వెంట పరుగెత్తింది. గౌరమ్మ.

"దాన్ని మాన్పించండి, పొగరుజాస్తీ, వరిపిండి వో గ్లాసెడు కావాలి. అని కిచెన్‌లో కొచ్చింది సరోజ వంటిల్లంతా వద్దేస్తు వరిపిండి యిచ్చి పంపేసింది.

## 2

సాయంకాలం అఫీసునించి వచ్చాడు రాజశేఖరం అరుణ భర్త. కాఫీ, చేగోడీలు, బిస్కట్లు బల్లమీదుంచి మంచినీళ్ల గ్లాసుంచి, కూచుని నిక్కర్లకు గుండీలు కుడుతున్నది అరుణ.

కోడళ్లిద్దరూ అందంగావున్నారు గదూ. బంగినపల్లి మామిడి పండురంగు, పెద్దికళ్లు అందమైన ముక్కు అంటూ తింటూ కాఫీ చప్పరిస్తున్నాడు,

తలవంచుకుని కుట్టుతూ, ఔను అన్నది,

ఇద్దరూ పట్టభద్రులే! అని ఆశ్చర్యం వెల్లడించాడు, చదువుకున్నారంటే నమ్మలేను ఇంటిపనీ వంటపనీ చూసుకుంటున్నారు, ఉద్యోగం చేయటం యిష్టం లేదటనా?

లేదుట ఉద్యోగం చేసే ఖర్మలేదుట

మరినువ్వు జాబ్‌చేయాలని ఆరాటపడతావేం?

ఉద్యోగం చేస్తుంటేనన్నా అందంగా కనపడతానేమోనని కుట్టటమైంది అల్మారలో పెట్టాలి,

కిటికీ అవతల నిలబడి పెద్దకోడలు విశాల తనవిశాలమైన కళ్లు తిప్పుతూ చేయి ఆడిస్తూ గట్టిగా అన్నది.

మీఅక్కగారు రోడ్డుమీదకి వెళ్లారు. గేటుమూయాలి బ్లాకీని పిలిచి కట్టేయాలి. ఆమె తెల్లచీరకట్టి, తలవిరబోసుకుని, కిటికీదగ్గర నిలబడి కళ్లుపెద్దవిచేసి చూస్తుంటే, మాఅబ్బాయి భయపడి, కెవ్వుమని అరిచి మంచంకిందదూరాడు. దెయ్యమనుకున్నాడు. దడుచుకున్నాడు ఆవిడనిలోపలికి పిలిచి తలుపు బైటగొళ్లెం పెట్టండి: తెల్లార్లూ నిద్దరపోకుండా మంచం మోస్తూ యింటిచుట్టూ తిరుగుతున్నది జీడిచెట్టు కింద పాము తిరుగుతున్నది కాటువేయదూ? దొంగలు తిరుగుతున్నారు, తలుపులు పొద్దూకంగానే వేసుకోవాలి అనిచెప్పి మాఆయన కాంప్ వెళ్లారు ఆమాటచెపితే, గాలిలేదు అందుకని గాలివున్న చోటు చూస్తున్నాను అంటుంది ఆవిడ.

ఆవిడట్లా తెల్లర్లూ తిరుగుతుంటే దొంగలురారు అని నవ్వాడు రాజశేఖరం,

విశాలమ్మ కోపంగా చూసివెళ్ళిపోయింది

పొద్దూకింది అరుణ వెళ్ళిచూస్తే బ్లాకీ, వెనకకాళ్లమీద కూచుని చూస్తున్నది, అరుణ వెళ్ళి మెళ్లోవటకాతగిలించి గొలుసు పట్టుకు తెచ్చింది ఇంటివారున్నవెపు స్తంభానికి వున్న రింగుకి గొలుసు బిగించివచ్చింది,

రాజశేఖరం అడిగాడు నీకిట్లా అలవాటైందదీ? నిన్ను కరవదే పిలవగానే వస్తుంది యెందుకనీ? నవ్వుతూ కాలాడిస్తూ ఉంటాడు నేను గూడా దానల్లేనే విశ్వాసంగల ప్రాణిననీ

నన్ను చూస్తే జాలివల్ల స్నేహంగా వుంటుంది. బ్లాకీకి అం దాలూ డిగ్రీలూ విలువ తెలియదు.

గేటు వక్కనే కొబ్బరిచెట్టు దాన్ని ఆనుకుని నిలబడింది అరుణ ఆకుబీడా కొనుక్కుని నవులుతూ వచ్చింది సోదరి అంద మైన వలువరస కనబడేట్టు నవ్వుతుంది,

గేటు తాళం వేసుకో ఇంక బైటికి పోను బ్లాకీలోపలి కొచ్చేసిందిగా. అన్నది.

"వచ్చేసింది." అని వెళ్లి తాళం బిగించింది అరుణ.

3

విశాలమ్మకి ఒంట్లో నలతగా వుంది వడకవేసింది డాక్ట రమ్మ వచ్చి చూసి ప్రెగ్నెంట్ అన్నది.

కొంతమందికి వేవిళ్ళజ్వరమూ వాంతులూ వస్తాయి. కొంతమందికి రావు విశాలా! బంధువునన్నా వంటమనిషినన్నా పెట్టుకో అనిదయగా మాట్లాడి ఫీజుతీసుకుని వెళ్లిపోయింది.

దూరపు బంధువు నరసమ్మ సాయానికి వచ్చింది విడో జుట్టు తీయించుకోలేదు విశాలమ్మ భర్తగారుకి ఆమె తమ్ముడికి జాబ్ చూపించాడు విశ్వాసంకలిగి ఉత్తరం అందగానే వస్తుంది పళ్లుయెత్తు మనిషి చామనచాయ చేతికి వెండిగాజు సాదా చీర నేతది, తెల్లరవికా నగలేం లేవు తలదువ్వి నెత్తిమీదికి ముడివేసి పిన్నులు గుచుతుంది, లేదా పైకిజడవేసి చుట్ట చుడుతుంది,

రెండు పూటలా వంటచేస్తుంది. పిల్లవాడి పనీచూస్తుంది బజారెళ్లి కూరలు తెస్తుంది పనిచేస్తూనే అన్నీ అడిగి తెలుసుకున్నది.

అరుణ కందిపచ్చడి రుబ్బుతుంటే చూస్తూ నిలబడింది ఆవిడ మీ అప్పా! పోలికలు దగ్గరగా లేవే? చాలా అందమైన మనిషి మొగుడెందుకు పోయినాడో? పాపం అంతచక్కదనం అడివిపాలైంది అడివినకాచిన వెన్నెలలాగా అని తాపీగా అంటున్నది.

విశాల స్నానంకానిచ్చి చీరా రవికా కట్టి సబ్బుపెట్టె చేత్తోపట్టుకు వస్తూ అన్నది

నీకు పోలేదూ? నీ వెన్నెల అడివిలో కాక యింట్లోకాస్తున్నదా? ఆవిడని ఆవిడమానాన వదిలేయ్. లోపలికిరా. అని లాక్కెళ్ళింది.

## 4

పిల్లల్ని వర్సరీనించి తెచ్చి, నీళ్ళుపోసి గుడ్డలేసి తిండి తినిపించి, తామున్న వేపు భాగంలో దింపుతున్నది అరుణ విశాలమ్మ కొడుకు రజనీకాంత్ బిళ్లతింటూ వస్తున్నాడు చాలా బొద్దు చాలా యెరుపు. చిక్కని జుట్టు నల్లగా వుండి వుంగరాలు తిరిగి మొహంమీద పడుతున్నది చొక్కాలాగు సాక్సూబూట్లూ చేతిలో చిన్నకర్ర

అమ్మా! రజనీ వస్తున్నాడు తలుపేయ్ అన్నది నాలుగేళ్ళ శశి.

విశాలమ్మ కళ్లు పెద్దవిచేసి అరిచింది, రజనీ రాక్షసుడా? యెందుకు తలుపేయాలి- అగదిలోనే వాడు పుట్టి పెరిగాడు. నిద్ర గూడా ఆగదిలోనే అందుకని అలవాటుగా వస్తాడు.

రజనీ లోపలికొచ్చి, కుర్చీలకున్న కవర్లులాగాడు దిళ్ళు కిందబడేశాడు ఒక కుర్చీతోశాడు పుస్తకాలుచింపాడు. చేతులో కర్రతో శశిని కొట్టబోయాడు శశి తల్లి వెనకాల దాక్కున్నది

నన్ను కొట్టు రజనీకాంత్, మా అమ్మాయిబదులు కర్ర దెబ్బలు నేతింటాలే అన్నదరుణ.

రజనీ కళ్ళు పెద్దవి చేసి చూశాడు గదిబయటి కొచ్చాడు. యెదురుగా బ్లాకీవచ్చింది దాన్ని కొట్టాడు అది రజనీ చేతిని వళ్ళతో పట్టుకున్నది రెండువళ్ళు దిగబడినై లేతచేతిలోకి

వరండాలో తాడుమీదపట్టుచీర ఆరేసి విశాల వచ్చింది బ్లాకీ వెళ్లిపోయింది చెయ్యియెత్తిచూస్తే గాట్ల నుండి రక్తం చుక్కలు పైకివచ్చాయి. విశాల కోపంగా చూస్తూ కసిరింది.

కర్రతో అందర్నీ కొట్టరాదని మందలించరాదు? అపిల్ల మీవెనకదాగోటమేమిటి? ఓదెబ్బతినలేదూ? అపిల్లను కొట్టి ఉంటే బ్లాకీని కొట్టేవాడుగాదు. వాడికేంతెలియదు నాలుగో యేడేగా.

"కర్ర అందనీవోకండి. యెత్తుగా బీరువాపైనవుంచండి నాకూతురికీ నాలుగోయేడే. పదోయేడుగాదు. అనిబైటికొచ్చి తలుపు పైగడియ పెట్టింది అరుణ.

ఇప్పుడీ కుక్కకాటుకి పద్నాలుగు ఇంజెక్షన్లు యిప్పించాలి. నాకు నెలలు నావల్ల అవుతుందా?

అక్కర్లేదు! పెంపుడుకుక్కగా కుక్కకు రోజు నీళ్ళు పోయిస్తున్నారు తుడుస్తాడు నౌకరు. పొడరద్దుతాడు, అది కరవలేదు. నోటితో చెయ్యిపట్టుకున్నది పళ్ళు దిగబడినై పూర కుక్కాగాదు. పిచ్చిదీగాదు, అనిపోబోయింది అరుణ.

మీరింకా వాటిని గూడా పిలవండి. అని కళ్ళుతుడుచుకుంటూ కొడుకు రెక్కపట్టుకు తీసికెళ్ళింది.

అరుణ కిచెన్‌లో కొచ్చింది. వెనకాలే రెండవ కోడలు సరోజ వచ్చింది.

మీ బంధువేమో గేటుతీసి నిలబడ్డాడు యేమౌతాడు మీకు? యెంవుద్యోగం చేస్తున్నాడు? చిన్నగిన్నెడు నెయ్యి కావాలి. రేపు తీర్చేస్తా కారు రిపేరుకెళ్ళింది సైకిలుమీద చిన్నా తమ్ముడు వెళ్లాడు ఇంకారాలేదు. చారులో నేతి తాలింపు పెట్టాలి మీమగారొస్తున్నారని ఫోన్ వచ్చింది. మీఆయన ఆఫీస్‌నించి ఫోన్ చేశారు.

బంధువుకాదు ఆఫీస్ ప్యూన్ అప్పలనాయుడు ఇవాళ భోజనం చేయకుండా వెళ్లారు ఇన్‌స్పెక్షన్‌ట త్వరగావెళ్ళిపోతూ కారియర్ కోసం మనిషివస్తాడని చెప్పివెళ్లారు. అని గబగబా కారియరే సర్ది, వాటర్ బాటిల్ కారేజీ అందుకుని వెళ్తుంటే కూడా వచ్చింది సరోజ ఇచ్చేసి తిరిగి వస్తుంటే మళ్లాకూడా వచ్చింది అంతఖరీదైన సూటు వేశాడేం? మంచిరంగున్నా డొక్కు

లాగా వున్నాడేం? మేము అలాంటి పిచ్చి పన్లుచేయం. ముందు మంచి తిండితిని, ఆరోగ్యంచూసుకుని, మిగిలిన డబ్బుతో కోనగలిగిన, గుడ్డలు కొనుక్కుంటాం పిల్లలకూ అంతే.

అరుణ నేయి బల్లమీదుంచింది,

అతనికి టి.బి. వస్తే నయం చేయించారు. మెల్లిగా కోలుకుంటున్నాడు కలవులేదట. అందుకని పనిలో కోచ్చేశాడు.

ఇదిగో రెండు పూరీలు మిగిలిపోయినై నేతితో చేశాను. కూరమిగలలేదు, యీ అరిటిపండు తినండి. కడుపులో చల్లగా వుంటుంది అని నేయి గిన్నె తీసుకుని వెళ్లిపోయింది.

అరటితొక్క నల్లగా నల్లబడింది పండు మిగంబండింది పూరీలు రంపంపొట్టుతేచేసినట్టున్నాయి. అరుణ పళ్లెంలో అన్నీ పెట్టునిలు, తలుపు గడియ పెట్టి వచ్చింది పూరీలూ పండూ కిటికీలోంచి అవతలికి గిరవాటేసింది, ఇచ్చినామె చేతులు నరాలు తేలకుండా మృదువుగా వుండి బంగారం రంగులో వున్నాయి

## 5

ఇంటియజమాని మూడవకోడలు శాంత ఆమె భర్త గిరిజాశంకర్ బదిలీ అయివచ్చారు భర్తకి ప్రమోషన్ వచ్చిందట డిప్యెయస్పీ అయినాడట వారికి సంతుకలగలేదింకా శాంతకు కుక్కన్ని పెంచటం యిష్టం హాబీ

మళ్లా సద్దుకున్నారు చిన్న భాగం అప్పగించాను శాంత అరుణతో నేస్తం కట్టింది కాని చేబదులడుగతూ వుంటుంది,

"యేమిటి చదువుతున్నారు రాత్రిపూట "అనడిగింది

"పరీక్షకు చదువుతున్నాను పగలు తీరుబాటులేదు"

"ట్యూటర్ని పెట్టుకున్నారా?"

ఇంకా లేదు చోటేదీ ముందు? వీధిలో చెట్టు కింద కూచుని ట్యూషన్ చెప్పించుకోవారి

కుదిరితే నాకూ్కడా చెప్పండి నేను బి.ఎ. తెలుగు. చివరిపరీక్ష వ్రాయాలి ఇప్పటికి రెండుసార్లు పోయింది ట్యూషన్ పెట్టుకుంటుగాని పాసయేట్టులేను

"సరే". అంటున్నది అరుణ.

అరుపులు యేడుపులూ వినబడి చెట్లున్న వేపు వెళ్ళారిద్దరూ.

విశాలమ్మకి సాయమిచ్చిన బంధువు నరసమ్మ యేడుస్తూ దూషిస్తున్నది. అరుణ అక్క పెద్దగా అరుస్తూ చేతులుతిప్పుతున్నది, మధ్యమధ్య విరగబడి నవ్వుతున్నది.

అరుణను చూడగానే నరసమ్మ మీదికొచ్చి కళ్లనీళ్లతో నిందాస్పదంగా అన్నది.

నేను వంటమనిషినా? స్వంత అన్నావదినా అనుకుని సాయమొస్తే యిదేనా నాకొచ్చిన గౌరవం? చాపకావాలంటే, నేనులేచి చాపయిస్తే, దానిమీద పెల్లికలావడుకుని కాళ్లుపట్ట మన్నది, మీ అక్క నేను పట్టనన్నానని, సిపెండిగ ...లూ

నువ్వా నీయోగ్యతకు అగౌరవమా? యెంతిస్తున్నా దేమిటి జీతం? వందలా వేలా? ఇంతతిండి వడేస్తున్నారేమో, వంట చేసినందుకు? అన్నది మీ అప్పగారు. నాచావయిచ్చేయమన్నా. నన్ను లాగి కిందపడేసి, నామంచం మీద శయనించి ది యేను గంతమనిషి. ఇదుగో నీబోడిచాప దాని మీదేడు. నేను కింద పడుకోలేను, నడుంనెప్పి, యీ నవారు మంచం బావుంది చల్లగా. అన్నది నరసమ్మ చీదింది కళ్ళుతుడుచుకున్నది.

మంచం మీది నించి లేవటం లేదు. గేటువతలికి గెంటి తాళం వేయండి అన్నదేడుస్తూ.

అరుణవూరుకోక, నేనా పనిచేస్తే మీరేగందడీ, నన్ను నిందించి, అయ్యో బంగారమంటి అప్పను వీధినపెట్టి కడిగేస్తున్నదని తాళంచెవి లాక్కుని తాళంతీసి, మీ అప్పని సగౌరవంగా లోవలికి తెస్తిరి. నేను దానికి లోకువ కాలేదూ? నేనొక్కత్తెనూ దాన్ని లేవదీయగలనా? లాక్కెళ్లగలనా? అది వస్తుందా? అమెలేచి యేదోవని మీద బయటికి పోగానే గేటు మూసి తాళంవేస్తాలెండి. అన్నది,

అలావీల్లేదు. నన్ను వంటమనిషని, నామంచం మీద శయనించి కాళ్లు పట్టమంటే పడిపూరుకుంటానా? కూటికి మొహం వాచివచ్చానా? రండి సాయంపడతా. శాంతమ్మా నువ్వురా. అని లాగింది.

ముగ్గురూ లేవదీశారు- కాని లాక్కెళ్తుండగా ఒకవిదిలింపు విదిలించి నరసమ్మను కిందబడేసి ఒకచెయ్యి పట్టుకుని లాగుతూ!

నిన్నే గేటవతకి గిరవాటేస్తా వంట ముండా నేనెవరనుకుంటున్నావు? కుమారిని, మహామారిని, మారిని అంటుండగా. పెద్దకోడళ్లిద్దరూ వచ్చారు. నరసమ్మను విడదీసి లేవదీశారు. అయిదుగురూ కలిసి బలవంతంగా నెట్టుకెళ్ళి గేటవతల నించోబెట్టారు. నరసమ్మ పరుగెత్తుకెళ్లి తాళం తెచ్చిగేటుకి తాళంవేసింది.

గేటవతల నిలబడి నవ్వుతూ అన్నది.

నీతరంగాదు నరుసూ! నన్ను వంపేయుటం? నేను ఛండాసురిని. నేను వుండదలచుకున్నన్ని వాళ్లావుంటా. ఈ గేటు దగ్గరరేవుంటా మీమొగుళ్లు రారా? మీదే తప్పని చెప్పి కొరడాలతో కొట్టిస్తా,

## 6

అరుణ చదువు మొదలెట్టగానే శాంతవచ్చింది. మామిడిచెట్టు వరకూ ఎక్స్‌టెన్షన్‌వైర్ పెట్టి, పదిహేను కేండిల్సున్న దీపం, దానికి నెత్తిమీద మూతబాతు మెడలాగా వుండి, గోడవేపు దీపంతివ్వుచ్చు. అరుణ ఆలంగీర్‌కీ వసియత్‌నామా, మూర్ఖ ఆంటోనీ చదువుతున్నది. శాంతవచిచ్చింది.

పరీక్ష పాసై యేంచేస్తారూ, టీచర్ చేస్తారా? అని అడుగుతూ ఖాళీకుర్చీలోకూచున్నది.

అహా చేయనివ్వరు అంతచిన్న జాబ్ చేస్తే గౌరవహానిట అని పుస్తకం చూస్తూ అన్నది.

"మరేం చేస్తారు"?

నా దగ్గర మంచి నవలలున్నాయి అనువదించి హిందీ వారపత్రికలకి పంపుతాను,

మీరు కుదుర్చుకున్న ట్యూటర్, ఒకసబ్జెక్టకి వంద తీసుకుంటాడుట వారానికి మూడురోజులు వస్తాడుట. మరీ యెక్కువడగటం లేదూ? మీరు వందయిస్తున్నారా?

యేమో నేనివ్వటంలేదు. కర్తగారేకుదిర్చారు, మీకు మూడు రోజులు వస్తానంటున్నాడు నాకదిలేదు, ట్యూషన్ మొదలెట్టి నెలైందా? అయిదుసార్లు దర్శనమిచ్చాడు, యేవేవి చదవాలో యేవేవి వదిలేయాలో చెప్తాడుట పాసౌతానుట మీరు అరగంటచాలని యాభై యివ్వండి. వారానికి మూడురోజులంటే నెలకి పన్నెండు రోజులు వస్తాడన్నమాట అంటే రోజుకి అర గంట సగటున నాలుగురూపాయలిస్తారన్నమాట.

"అలాచెప్తే వస్తుందా?

వస్తుందనిగాదు. మనమే చదువుకోవాలని ఆయన ఉద్దేశం,

పదిహేను రూపాయలు చేబదులివ్వండి నాదగ్గర ముప్ఫై అయిదే వున్నాయి. అన్నది.

మాట్లాడిస్తూ చదువుకో నీయదనీ, పదిహేనేగదా యాభై అడగలేదని, అరుణ లేచి కిచెన్‌తాళం తీసి బోపుల పెట్టిలో వున్న పదిహేను తెచ్చి యిచ్చింది. శాంత వెళ్లిపోయింది.

నెలగడిచింది, మేష్టరు నవ్వుతూ అన్నాడు.

అదేం ట్యూషన్ అరుణమ్మా! అలాంటిది కుదిర్చిపెట్టావేం? ట్యూషన్ చెప్పించుకున్నంతసేపూ కుక్కపిల్లలు అన్ని వైపులా మీదబడినాకుతూ. పాకుతూ గెంతుతూవుంటాయి శాంతమ్మ పాఠం వింటుందో లేదో అనుమానమే

పోనీ ఆపేయండి మీరు అడిగినంతా యివ్వటంలేదుగా. అన్నది నోట్సురాసుకుంటున్నది.

ఇస్తాను అన్నది. ఇస్తుందేమోననే ఆశతో సాగిస్తున్నా, ఒక కుక్కపిల్లను యెత్తుకుని దానిమూతి ముద్దులాడుతుంది. సంతు కలగలేదేమో అమాతృ ప్రేమంతా కుక్కపిల్లల మీద కురిపిస్తున్నది.

నేనూ అందుకే, మా ఆయన్ని అంటిపెట్టుకుని యీ అద్దె యింట్లో కాలక్షేపం చేస్తున్నాను, అని పకపక నవ్వింది అరుణ, ఆమె మాటల్లోని అర్థం గ్రహించి ట్యూటరూ నవ్వాడు మళ్లా.

7

అరుణ అత్తగారు జగదాంబ ఉత్తరాన కాశీ బద్రీనాథ్, పూరీ, గంగాస్నానం కానిచ్చుకుని, దోవలోడిగి కొడుకు యింటికివచ్చింది సింహాచలం అన్నవరం, అరసవిల్లి. శ్రీకూర్మం చూడాలట. తానే అత్తెసరు పెట్టుకుని, ఒకమూల శుభ్రంచేసి తన భోజనం కానిస్తున్నది కరెంట్ వదలలేదు అరుణ నిల బడి విసురుతున్నది.

అదేం పనిమనిషి? ఒకటేపరుగు పోవాల పోవాల అం టుంది, చేతికి దినవన్నీ పట్టుకుపోతున్నది

"నేనుపెట్టుకోలేదు మాఅబ్బాయే చూస్తారవన్నీ" అది పనిమనిషికాదు పనిమనిషి గౌరమ్మ బిడ్డనుగన్నది, తనపిన్న తల్లి అదెమ్మను తనొచ్చేదాకా చేయమన్నదట అదెమ్మ వాచ్ మన్‌భార్యట నేనెన్నడూ పనిచేసి యెరగను నేను పనిమనిషిని గాను నన్నలా అనద్దు అంటుంది దాన్నిమాన్పిస్తేమాళ్లా మనిషి అందదు అందినా పెద్ద గొడవ తేస్తుంది.

సరోజ వాకిట్లోనిలబడి శనగపిండి గొట్టం కావాలని అడుగుతూ నిలబడి,

"యేమౌతారు?" అన్నది.

"అత్తగారౌతారు"

మీరు అన్నీటైమ్ ప్రకారం చేసుకుని పరీక్షలు రాస్తున్నా రనీ, పాసైనారనీ మీ ఆయన రోజూ పొగడటమే వినలేక ఛస్తున్నా, ఆయనవుమసైజర్ చేపను పట్టినట్టు ఆయన్ను పట్టా లనిచూస్తున్నారా ఆయనజోలికి పోవద్దు, నేను చాలాకట్నం తోనేవచ్చా. అనిగొట్టం బల్లమీదుంచింది.

అరుణ శనగపిండి యిచ్చి పంపేసింది.

యెవరామనిషి? యేమిటంటుంది? మజ్జిగ అన్నం తింటూ అడిగిందత్తగారు.

"మనిషికాదు, ఇంటివారి రెండోకోడలు యేమంటున్న దంటే, ఓనాడు మీరు అన్నారు చూడండి నేను మీ అబ్బాయి కనబడగానే బుజాలమీదకెక్కి దిగనుట వలలో వేసుకున్నానుట,

మందుపెట్టానుట ఆదేభాష అనాగే తనమగనిమీద ప్రయోగించ వద్దు అని హెచ్చరిస్తున్నది. అని వెళ్లిపోయింది అరుణ,

అత్తగారు విస్తరిమడిచి పట్టుకుని లేచింది.

మధ్యన్నం అత్తగారు విశ్రాంతి తీసుకుంటున్నారు. విశాలవచ్చింది. ఇంతచిన్న భాగంలో మీరుంటే, చుట్టాలెట్టా వస్తారండీ యెందుకొచ్చారు. నీళ్లు చాలవు.

యాత్రలుచేసి వస్తూడిగారుట వెళ్లిపోతారుట.

అని నగలూ వంటిమీదుంచుకునే, ఒక్కరే యాత్రల కెళ్ళివస్తున్నారా? అవడిగింది నిలబడి.

ఒక్కరూ వెళ్లలేదు, యేనుగంత తమ్ముడూ యమాల వాళ్లంటి నలుగురు చెల్లెళ్లూ తోడువెళ్లారు వాళ్లు అన్నవరంలో వెయిట్ చేస్తారుట నీవు నీకొడుకును చూసిరా. అని ఆవ్వకి పర్మిషనిచ్చారుట

యెవర్నీ తాకకుండా పోద్దూకులూ మడే యాత్రలెట్టా చేశారు?

ఆవిడే వండుకుంటుంది పప్పుబియ్యం, గిన్నెలూ కూడా తీసికెళ్తారు వంకాయలు నిప్పులమీద కాల్చి, తొక్కతీసేసి ఉప్పువేస్తారు, యెండు మిరపనిప్పుల మీదపార్లించి తీసేసి నలిపి వంకాయలో కలుపుతారు, అదికూర పచ్చిమిరపమిరప మూరిఉప్పు కలిపి నిమ్మరసం పిండితే అదిపచ్చడి అరటి పండు మజ్జిగా తీసుకుంటారు. అనియాత్రలెట్టా చేస్తారుచెపుతున్నాది అరుణ.

కొంగువరిచి పడుకున్న అత్తగారు లేచి కూచున్నది. యెవరూ యెందుకు తాకలేదూ? మీకుక్కతాకిందిగా, స్నానం చేశాను దీని అప్పు మీకుక్కను నామీదికి వుసిగొల్పింది వరుగెత్తు కొచ్చి. వెనక్కాళ్లమీద నిలబడి, ముందుకాళ్లుయెత్తి నామీదపెట్టి నాకింది ఇంటికి పోయి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి అన్నది కళ్లారుస్తూ.

అది కుక్కగాదు, బ్లాకీ. అని వింతగా చూసి విశాల వెళ్లిపోయింది.

"ఆవిడకు యిబ్బందిరోజులేమో. చెరగుమాసినట్టున్నది. ఇంట్లోనే కలుపుకుంటారా మీరంతా? వేరేగదిలేదూ? అని దీర్ఘంతీసిందత్తగారు.

లేదండి. ఇల్లేచాలదు. నాలుగుకాపరాలు ఇల్లువాళ్లదీ వాళ్లిష్టం అరుణ వెళ్ళిపోయింది, ఆరాత్రికి అత్తగారు మూలు గుతూ కటికనేలమీద పడుకున్నది వరండాలో నరసమ్మవచ్చి చూసింది.

నేనుస్నానం చేసి ఫలహారం చేసివ్వనా? అనినవ్వుతూ పలకరించింది.

అత్తగారు నరసమ్మను యెగాదిగా చూసి, విధవరాలని నిర్ణయించింది.

నాకు పనికిరాదు, నువ్వుజుట్టు తీయించుకోలేదు. నువ్వు చేసే ఫలహారం నేతినరాదు. అరుణా అప్పకుమాత్రం జుట్టెం దుకు? విరబోసితిరగట మేమిటి ఇక్కడెందుకున్నదీ? యెన్న ళ్లైందీ వచ్చీ?

నీకొడుకు మొహాన కప్పేందుకు. ఆయనరాగానే ఆయన చుట్టూ తిరుగుతుంది అరుణా అప్ప మీకు అన్ని నగలెందుకు? వృద్ధనారీ పతివ్రతా అని, యింటిదగ్గరేవుండచ్చుగా. మొగుడి సేవజేసుకోవచ్చుగా. పోనీ ఆనగలు యింటో దాచిరావచ్చుగా అని నరసమ్మ యెద్దేవాచేసింది తనను గుండు చేయించుకోలే దన్నదని, పనికిరావు అన్నదని కోపమొచ్చింది.

మా ఆయనకు పక్షనాతమొచ్చింది మంచంలోవున్నాడు చేసి చేసి ప్రాణంచాలు కొచ్చింది నేను మంచాన పడతానే మోనని యాత్రలుచేసి వద్దామని వచ్చాను నగలింట్లో యిన పెట్టెలో దాచి వచ్చేస్తే! యేదో డబ్బు అవసరం పడినా నగలు తాకట్టుపెట్టి డబ్బు తెచ్చుకుంటారు. లేదా అయిన కాడికి అమ్మేస్తారు.

యేం చేసుకుంటారు అన్ని నగలు?

కూతుళ్ళకిచ్చు కుంటా.

కోడళ్ళకివ్వరా? నవ్వుతూ అడిగింది నరసమ్మ

వాళ్ళేం తెచ్చి నాకిచ్చారు. పారెన్నా తెచ్చుకోలేదు. అని కళ్ళుమూసుకు పడుకున్నది.

మీ అబ్బాయంతా మీపోలికే, మీఅమ్మ చాలా అందంగా వుంటుంది? అని అందరితో అంటూవుంటారు. అని వెళ్ళిపోయింది నరసమ్మ.

మరునాడత్తగారు అన్నవరం వెళ్ళిపోయింది.

గిరిజాశంకర్ అన్న భరద్వాజు, రెండవ అన్న భార్గవ, అరుణ భర్త రాజశేఖర్ పర్మిషన్ పొందారు. రోజు తమ యిల్లాళ్లు చేసే కంప్లెయింట్స్ వినలేక పోయారు. నరసమ్మ సాక్ష్యమిచ్చింది మెయిల్లో రిజర్వేషన్ చేయించారు. అరుణా అప్పగార్ని కారులో యెక్కమని మర్యాద చేసితీసికెళ్ళి మెయిల్లో కూచోబెట్టి, దోవలో తినటానికి పళ్లూ ఫలహారం కొనిచ్చి: మెయిల్ కదిలివెళ్లాక యింటికి చేరారు.

అంతావూపిరి పీల్చుకున్నారు.

/•/•/